పనిచేసే ప్రభుత్వానికే మళ్లీ పట్టం కట్టండి

ఇబ్రహీంపట్నం: వర్షకొండలో కల్యాణ మండపాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

- కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు
- మల్లాపూర్‌లో కల్యాణలక్ష్మి చెక్కులు, బతుకమ్మ చీరలు, క్రీడాకారులకు స్పోర్ట్స్‌కిట్ల పంపిణీ
- ఎల్లమ్మ ఆలయం నిర్మాణానికి రూ.50 లక్షల నిధుల మంజూరు పత్రం అందజేత
- వర్షకొండలో రూ.17లక్షలతో నిర్మించిన కల్యాణ మండపం ప్రారంభం

మల్లాపూర్, అక్టోబర్ 7: సీఎం కేసీఆర్ నాయకత్వంలో రానున్న శాసనసభ ఎన్నికల్లో వందకు పైగా ఎమ్మెల్యే సీట్లు గెలుపొంది మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని, ప్రజల సంక్షేమం కోసం పనిచేసే బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు మళ్లీ పట్టం కట్టాలని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పిలుపునిచ్చారు. శనివారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో 45 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు, మహిళలకు బతుకమ్మ చీరలు, క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీల నాయకుల మాటలు నమ్మవద్దని సూచించారు. గతంలో పాలించిన కాంగ్రెస్ నాయకులు ప్రజలకు ఏం చేశారో...ప్రస్తుత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏమిచేస్తుందో నాయకులు ప్రజలకు వివరించాలని సూచించారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రజలకు ఎన్ని అడ్డంకులు వచ్చిన ఏనాడూ సంక్షేమ పథకాలను అపలేదని, ప్రతి క్షణం ప్రజల సంక్షేమం కోసం పనిచేసే ఏకైక నాయకుడు సీఎం కేసీఆర్ అని స్పష్టం చేశారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సంజయ్ కల్వకుంట్లను ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం మల్లాపూర్‌లో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఎల్లమ్మ ఆలయానికి దేవదాయ శాఖ నిధుల నుంచి రూ. 50 లక్షల మంజూరు పత్రాన్ని అందజేశారు. మల్లాపూర్‌లో ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలకు పరామర్శించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ కాటిపల్లి సరోజన, జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ వీర్‌సింగ్, ఎంపీడీవో జగదీశ్, వైస్ ఎంపీపీ గౌరు నగేశ్, ఆర్బీఎస్ జిల్లా డైరెక్టర్ దేవ మల్లయ్య, మండలాధ్యక్షుడు కొమ్ముల జీవన్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తోట శ్రీనివాస్, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి ప్రభుత్వ పెద్ద పీట

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 7: పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తున్నదని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పేర్కొన్నారు. శనివారం వర్షకొండలో ఎస్‌డీఎఫ్, డీఎంఎఫ్ నిధులు రూ.17లక్షలతో కమ్యూనిటీ కల్యాణ మండపాన్ని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ప్రారంభించారు. అంతకు ముందు ఎమ్మెల్యేను సర్పంచ్ దొంతుల శ్యామలాతుకారాం, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు పొన్‌కంటి వెంకట్, బీఆర్ఎస్ నాయకులు శాలువాలతో సన్మానించారు. అనంతరం డబ్బా, వర్షకొండ గ్రామాలకు చెందిన పలువురికి గృహలక్ష్మి పథకం ద్వారా మంజూరైన ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలు పెండ్లి చేసుకోవడానికి ఇబ్బందులు లేకుండా గ్రామంలో కల్యాణ మండపాన్ని ఏర్పాటు చేశామన్నారు. రానున్న ఎన్నికల్లో తన తనయుడు డాక్టర్ సంజయ్ కల్వకుంట్లను ఆదరించి భారీమెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ జాజాల భీమేశ్వరీ, వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, ఎంపీటీసీ దేశెట్టి శాంత, పంచాయతీ కార్యదర్శులు రాకేశ్, రాణి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దశరథ్‌రెడ్డి, నాయకులు మామిడి సురేశ్‌రెడ్డి, లింగంపల్లి గంగాధర్, జగన్‌రావు, కంటం రమేశ్, దోమకొండ చిన్నరాజన్న, నేమూరి సత్యనారాయణ, బాయ్ పెద్ద లింగారెడ్డి, లక్ష్మణ్, జీవన్, పుప్పాల నర్సయ్య, గంగాధర్, చిన్నారెడ్డి, తోకల శేఖర్, ఆరెపల్లి రాజేందర్, తుమ్మల సామెల్, కాలేశ్వరపు రాజయ్య, ఆరపెల్లి అశోక్, సల్వాల శంకర్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



మల్లాపూర్:మండల కేంద్రంలో క్రీడాకారులకు స్పోర్ట్స్‌కిట్లను అందజేస్తున్న కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌ను కలిసిన ప్రజా సంఘాల జేఏసీ నేత

కమిషన్ చైర్మన్ వెంకటయ్యతో భాస్కర్

కోరుట్ల, అక్టోబర్ 7: పట్టణానికి చెందిన ప్రజా సంఘాల జేఏసీ కార్యనిర్వహణ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు పేట భాస్కర్ శనివారం తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన చైర్మన్‌గా బాధ్యతలు తీసుకున్న వెంకటయ్యకు హైదరాబాద్‌లోని ఆయన కార్యాలయంలో శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ ప్రజల సమస్యల పరిష్కారంలో చొరవ చూపాలని, కుల వివక్షతపై అవగాహన కల్పించేలా సదస్సులు నిర్వహించాలని భాస్కర్ కోరారు. ఇక్కడ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బత్తుల శంకర్ ఉన్నారు.

కార్యదర్శికి సన్మానం

మెట్‌పల్లి,అక్టోబర్7:మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఇన్‌చార్జి కార్యదర్శిగా విధులు నిర్వహించి ఉద్యోగోన్నతిపై రాజన్నసిరిసిల్ల జిల్లా బోయినపల్లికి బదిలీపై వెళ్తున్న రమణను శనివారం పీఏసీఎస్ మాజీ చైర్మన్ అల్లూరి మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించారు. మార్కెట్ అభివృద్ధి కోసం ఇన్‌చార్జి కార్యదర్శిగా ఎంతో కృషి చేశారన్నారు. కార్యక్రమంలో వ్యాపారులు పురుషోత్తం, సురేందర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రమేశ్‌బాబును కలిసిన ఇప్పపెల్లి గ్రామస్తులు

ఎమ్మెల్యే రమేశ్‌బాబుకు సమస్యను వివరిస్తున్న ఇప్పపెల్లి గ్రామస్తులు

కథలాపూర్, అక్టోబర్ 7 : మండలంలోని ఇప్పపెల్లి గ్రామస్తులు వేములవాడ ఎమ్మెల్యే డాక్టర్ చెన్నమనేని రమేశ్‌బాబును శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే సిఫారస్ లెటర్ ఉందని చెప్పి గ్రామశివారులోని ప్రభుత్వ భూమిని కొందరు కబ్జా చేస్తున్నారని ఎమ్మెల్యేకు తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే తాను ఎవరికీ ఎటువంటి లెటర్ ఇవ్వలేదని చెప్పినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే తహసీల్దార్, కలెక్టర్, పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఎమ్మెల్యే సూచించినట్లు తెలిపారు. ఇక్కడ వివిధ కులసంఘాల సభ్యులు ఉన్నారు.

శ్రావణమాసం రాఖీ చాలెంజ్ అవార్డు అందుకున్న డీఎం

అవార్డు అందుకుంటున్న కోరుట్ల ఆర్టీసీ డీఎం విజయమాధురి

కోరుట్ల, అక్టోబర్ 7: పట్టణంలోని టీఎస్ ఆర్టీసీ డిపో మేనేజర్ విజయమాధురి శనివారం శ్రావణమాసం రాఖీ చాలెంజ్ అవార్డును అందుకున్నారు. హైదరాబాద్‌లోని టీఎస్ ఆర్టీసీ కళాభవన్ లో జరిగిన రాష్ట్ర స్థాయి రాఖీ శ్రావణమాసం చాలెంజ్ అవార్డుల ప్రదానోత్సవంలో భాగంగా ఆర్టీసీ ఎండీ సజ్జనార్, ఈడీ వినోద్ కుమార్, ఆర్ఎం సుచరిత చేతుల మీదుగా డీఎం ఆవార్డును స్వీకరించారు. అవార్డు రావడానికి కండక్టర్, డ్రైవర్, మెకానిక్ సూపర్‌వైజర్ల పాత్ర ఎంతో ఉందని, ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ కోరుట్ల డిపోను లాభాల బాటలో ముందు ఉంచేలా కృషి చేయాలని డీఎం కోరారు.

కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

కోరుట్ల రూరల్, అక్టోబర్ 7 : మాదాపూర్‌లో జడ్పీటీసీ దారిశెట్టి లావణ్య, సర్పంచ్ రాజేశ్ శనివారం గ్రామానికి చెందిన వనతడుపుల మానస, ఆడెపు హేమలతకు కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షుడు గడ్డం ఆదిరెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

ముకాస అధ్యక్షుడిగా శ్రీనివాస్

మెట్‌పల్లి,అక్టోబర్7:మెట్‌పల్లి మున్నూరు కాపు సంఘం నూతన అధ్యక్షుడిగా బీఆర్ఎస్ నాయకుడు ఉజగిరి శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఈ ఎన్నికలు నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన శ్రీనివాస్‌ను సంఘ సభ్యులు శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.

అదనపు వరకట్నం కేసు

కథలాపూర్, అక్టోబర్ 7 : కోరుట్ల పట్టణానికి చెందిన సామల్ల రాందాస్‌పై అదనపు వరకట్నం వేధింపుల కేసు నమోదు చేసినట్లు కథలాపూర్ ఎస్ఐ కిరణ్‌కుమార్ శనివారం తెలిపారు. కథలాపూర్ మండలం బొమ్మెన గ్రామానికి చెందిన సామల్ల ఆశ్వినికి రాందాస్‌తో 12 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఇటీవల ఆశ్వినిని అదనంగా వరకట్నం రూ. 5 లక్షలు తేవాలని ఆమె భర్త రాందాస్ వేధింపులకు గురిచేస్తూ దాడికి పాల్పడ్డారు. దీంతో విసిగిపోయిన అశ్విని పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేయడంతో రాందాస్‌పై అదనపు వరకట్నం వేధింపుల కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కిరణ్‌కుమార్ పేర్కొన్నారు.

కొడుకుపై తండ్రి దాడి..

కథలాపూర్, అక్టోబర్ 7 : చింతకుంట గ్రామానికి చెందిన దండవేని గంగనర్సయ్యపై దాడి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కిరణ్‌కుమార్ శనివారం తెలిపారు. ఈ నెల 6న చింతకుంట గ్రామంలో తన ఇంటిలో దండవేని హరికృష్ణ, అతని తండ్రి గంగనర్సయ్య అప్పుల విషయంపై చర్చించుకున్నారు. ఈ క్రమంలో కోపోద్రిక్తుడైన గంగనర్సయ్య కొడుకు హరికృష్ణ తలపై కర్రతో కొట్టడంతో తీవ్రగాయాలపాలయ్యాడు. హరికృష్ణ ఫిర్యాదుమేరకు గంగనర్సయ్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కిరణ్‌కుమార్ పేర్కొన్నారు.

చేప పిల్లల పంపిణీ

కథలాపూర్, అక్టోబర్ 7 : మండలంలోని మత్స్యకారులకు ప్రభుత్వం సరఫరా చేసిన చేప పిల్లలను ఎంపీపీ జవ్వాజి రేవతి శనివారం పంపిణీ చేశారు. మండలంలోని 30 కుంటలు, చెరువుల్లో చేపలు పెంచడానికి వీలుగా 3.62 లక్షల చేప పిల్లలను మత్స్యకారులకు అందించామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో జనార్దన్, ఎంపీటీసీ బాదినేని రమేశ్, మత్స్యశాఖ ఫీల్డ్ అసిస్టెంట్ గణేశ్, ఫిషర్‌మన్ రాజేందర్, సంఘం ప్రతినిధులు కల్లెడ గంగాధర్, శంకర్, జలేందర్ తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్‌గా ఎంపికైన యువకులకు సన్మానం

మేడిపల్లి, అక్టోబర్ 7 : భీమారం మండలం పసునూర్ గ్రామానికి చెందిన దాసరి ప్రణయ్ సివిల్ కానిస్టేబుల్‌కు ఎంపికకాగా శనివారం తెలంగాణ అంబేద్కర్ భీమారం మండలాధ్యక్షుడు బంగారు దీపక్ సన్మానించిచారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పల్లి అర్జున్, ప్రధాన కార్యదర్శి నల్ల గణేశ్, మండల ఉపాధ్యక్షుడు దాసరి అరవింద్, నాయకులు మల్లికార్జున్, చింటూ పాల్గొన్నారు.

జడ్పీ చైర్‌పర్సన్ సన్మానం

జగిత్యాల, అక్టోబర్ 7 : అనంతారం గ్రామానికి చెందిన బొమ్మిడి నవీన్ ఇటీవల ప్రకటించిన కానిస్టేబుల్ ఫలితాల్లో ఉద్యోగం సాధించగా జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు గాదె శ్రీనివాస్, ఉప సర్పంచ్ బత్తిని మహేశ్, బత్తిని తిరుపతి, అనవేణి తిరుపతి, చేని సురేందర్, గణేశ్ పాల్గొన్నారు.

బుగ్గారంలో..

ధర్మపురి,అక్టోబర్ 7: బుగ్గారం మండల కేంద్రానికి చెందిన మసర్తి జీవన్, మాదాసు హరీశ్ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించగా.. మండల కోఆప్షన్ సభ్యుడు అబ్దుల్ రహమాన్ ఆధ్వర్యంలో శనివారం సన్మానించారు. పట్టణ యువకులు తదితరులు పాల్గొన్నారు.